# క్రీస్తు మృతినొందిన దినమేది

"క్రీస్తు జీవితం, 2లో" "మూడు రాత్రింబవళ్లు" అనే వ్యాసం చేర్చబడింది (మత్తయి 12:40), క్రీస్తు పునరుత్థానాన్ని గురించి ఆలోచించినప్పుడు ఈ సంగతిని గూర్చి యింకా కొంత చదువాలని అనుకున్నాం.[1] ఇతర చోట్లకూడా ఈలాటి చర్చను ఎదురు చూచాం – చివరి వారం ప్రత్యేకించి క్రీస్తు ప్రభువు ఏ దినాన మృతిపొందారు ఎంతకాలం సమాధిలో ఉన్నారు[2] అనే అంశాన్ని పూర్ణంగా చర్చించే సమయం వచ్చింది.

క్రీస్తు ప్రభువు వారంలో తొలి దినాన మృతులలోనుండి లేచుట దగ్గరనుంచి మన చర్చ ఆరంభమౌతుంది. "ఆదివారము తెల్లవారినప్పుడు యేసు లేచి" అని మార్కు రాశాడు (మార్కు 16:9)[3] – మరియు యితర సువార్త రచనలు అదే సంగతి తెలుపుతున్నాయి.[4] మనం యింకా ముందుకు పోక, ఈ ప్రాథమిక సూత్రాన్ని ఒప్పుకొని తీరాలి.

ఆయన లేచిన దినాన్ని మనం అంగీకరించినట్టు ఊహించిన మీదట. మన అసలు ప్రశ్న ఏమంటే: "క్రీస్తు మృతినొందిన దినమేది?" పూర్వం, యూదుల వారంలో ఆరవ దినాన – అంటే, రమారమి మన శుక్రవారాన క్రీస్తు చనిపోయినట్టు ఎక్కువమంది నమ్మేవారు.[5] Robert Thomas, Stanley Gundry యిలా రాశారు: "శుక్రవారమున యేసు చనిపోయినట్టు సంఘము పారంపర్యంగా దృష్టి ఉంచింది."[6] ఈ ముగింపు లేక తీర్మానాన్ని ఆధారం చేసికొని క్రీస్తు పరిచర్యకు సంబంధించిన చివరి వారపు నా పొందిక ఆధారపడియుంది.

ఏదియెలాగున్నా, కాలం గడచిన కొలది భిన్నమైన అభిప్రాయాలు పుట్టాయి. ఉదాహరణకు రెండవ శతాబ్దంలో, క్రీస్తు భోజనం చేసిన పస్కా దినాన్ని మానవ కల్పిత ఉత్సవంగా సంఘంలోని ఒక భాగం ఎత్తుగడ వేసింది. ఈ ఆచారాన్ని వ్యతిరేకించడానికి, ప్రభువు నిజంగా పస్కా భోజనమే చేయలేదని కొందరు అడ్డగించారు. (అది ఏదైనా) ఏ దినాన ఆయన ఆ భోజనం చేశారో ఆ దినానే ఆయన మరణించాలనే అవసరత, క్రీస్తు మరణ దినపు ఉపదేశం మీద ప్రభావం చూపింది.

క్రీస్తు శుక్రవారం మరణించలేదని కొందరు యింకను బోధిస్తునే ఉన్నారు. B. F. Westcott అనే గ్రీకు పండితుడు, క్రీస్తు గురువారం సిలువవేయబడ్డారని వాదించాడు.[7] క్రీస్తు గురువారం చనిపోయి ఉండవచ్చునని Narrated Bible అంటుంది.[8] నా వద్ద విదేశంనుండి వచ్చిన ఒక ఉత్తరం ఉంది. అది ప్రభువు బుధవారం చనిపోయినట్టు నిర్బంధపరచుతుంది.

మనం ఈ సందర్భంలో చేసే తీర్మానం విశ్వాసానికి సంబంధించిన ప్రశ్న కాదు. ప్రభువు వారంలో మొదటి దినాన లేచారని మనం అంగీకరించినంత కాలం మన సహవాసానికి భంగం కలుగకుండా ఆయన మృతినొందిన దినాన్ని గూర్చి భిన్నాభిప్రాయం

లేకుండా ఉండగలం. ప్రాథమికంగా, క్రీస్తు బహిరంగ పరిచర్యలో చివరి వారపు సంభవాలను మనం ఎలా అమర్చుతామో అన్న ప్రశ్న కలుగుతుంది. ఏదియెలాగున్నా, ఈ ప్రశ్న కొందరికి పట్టింపుగా ఉంటుంది గనుక, దాన్ని గురించి చర్చించడానికి తగిన సమయం తీసికొందాం.

## ఆయన శుక్రవారం చనిపోయినట్టు నమ్మడానికి కారణాలు

మొదటిగా, క్రీస్తు శుక్రవారం చనిపోయారని నేను నమ్మడానికి రెండు కారణాల నిస్తాను. ఇంకా అధిక సమాచారం కొరకు గత పాఠాలను చూడవలసి యుంటుంది.

1. "పస్కావంటిది – కాని పస్కా" భోజనం కాదు అని కొందరన్నట్టు గాక,[9] క్రీస్తు నిజంగానే పస్కాభోజనం చేశారని నేను నమ్ముతాను. ప్రభువు పస్కా భోజనాన్ని చేశారా లేదా అనేది ఈ చర్చకు అవసరమైన భాగమైయుంది. లూకా 22:7లో లూకా యిలా రాస్తున్నాడు: "పస్కా పశువును వధింపవలసిన పులియని రొట్టెల పండుగ రాగా." మత్తయి 26:17లో యిలా రాయబడియుంది: "పులియని రొట్టెల పండుగలో మొదటి దినమందు, శిష్యులు యేసునొద్దకు వచ్చి – పస్కాను భుజించుటకు మేము నీకొరకు ఎక్కడ సిద్ధపరచ గోరుచున్నావని అడిగిరి" అందుకాయన "మీరు పట్టణమందున్న ఫలాని మనుష్యుని యొద్దకు వెళ్లి – నా కాలము సమీపమైయున్నది; నా శిష్యులతో కూడ నీయింట పస్కాను ఆచరించెదనని బోధకుడు చెప్పుచున్నాడని అతనితో చెప్పుడనెను" (మత్తయి 26:18). అప్పుడు "యేసు తమకాజ్ఞాపించిన ప్రకారము శిష్యులు చేసి పస్కాను సిద్ధపరచిరి" (మత్తయి 26:19). "సాయంకాలమైనప్పుడు ఆయన పండ్రెండు మంది శిష్యులతో కూడా భోజనమునకు కూర్చుండెను" (మత్తయి 26:20). తన శిష్యులతో కూడ ఆయన బల్లయొద్ద కూర్చొండి, "– నేను శ్రమపడకమునుపు మీతో కూడా పస్కాను భుజింపవలెనని మిక్కిలి ఆశపడితిని" (లూకా 22:15). పై లేఖన భాగాలను బట్టి, క్రీస్తు పస్కా భోజనం చేశారని నేను తీర్మానానికి వచ్చాను.[10] ఆయన భోజనము చేసిన దినముననే క్రీస్తు మరణించినందునను ఆ సంవత్సరం పస్కా శుక్రవారం వచ్చినట్టు సాధారణమైన అంగీకారం ఉండుటవలనను, ఇది క్రీస్తు మరణాన్ని శుక్రవారంగా నిర్ధారిస్తుంది.

2. ఏడు దినాల సబ్బాతుకు ముందు ప్రభువు చనిపోయారని నేను నమ్ముతున్నాను. "సిద్ధపాటు దినము"న క్రీస్తు మరణించినట్టు సువార్త రచనలన్నియు సూచిస్తున్నాయి (యోహాను 19:31; మార్కు 15:42; లూకా 23:54; మత్తయి 27:62లను చూడు). "ఇది సబ్బాతు కొరకైన సిద్ధపాటు దినం, అంటే, అది సబ్బాతుకు ముందు దినం" (మార్కు 15:42; లూకా 23:54; యోహాను 19:31లను చూడు). ఈ సబ్బాతును పండుగ కాలంలో ఏడవ దినం కాక ప్రత్యేకమైన "విశ్రాంతి" దినంగా చేయడానికి కొందరు ప్రయత్నించారు. కాని సమాధి యొద్దకు వచ్చిన యిద్దరు స్త్రీలకు సంబంధించి లూకా చూపిన కాలక్రమము అలాటి తీర్మానాన్ని రద్దుపరచుతుంది.

- యోసేపు, నీకొదేములు ప్రభువు దేహాన్ని సమాధి చేయడానికి సంబంధించి,

"ఆ దినము సిద్ధపరచు దినము; విశ్రాంతి దినారంభము కావచ్చును" అని లూకా సూచించాడు (లూకా 23:54). ఆ యిద్దరు పురుషులు ప్రభువు దేహాన్ని సిద్ధపరుస్తుండగా, యిద్దరు స్త్రీలు గమనిస్తున్నారు (లూకా 23:55).

- సూర్యాస్తమయంతో సబ్బాతు ఆరంభమయ్యింది. (ఆ ప్రాంతంలో వారు ఎక్కడ బస చేస్తున్నారో) అక్కడికి "తిరిగి వెళ్లి, సుగంధ ద్రవ్యములను పరిమళ తైలములను సిద్ధపరచి" (లూకా 23:56ఎ), "ఆజ్ఞ చొప్పున విశ్రాంతి దినమున తీరికగా ఉండిరి" (లూకా 23:56బి).
- "ఆదివారమున తెల్లవారుచుండగా (ఆ స్త్రీలు) తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసికొని సమాధి యొద్దకు వచ్చి"రి (లూకా 24:1).

లేఖన భాగంలో లూకా 23:56 వెంట లూకా 24:1 వస్తుంది. వారు విశ్రమించిన సబ్బాతు దినాన్ని ఆనుకొని వెంటనే వచ్చిన దినం "వారంలో తొలి దినం" (మత్తయి 28:1). ఇందునుబట్టి విశ్రాంతి దినము అని చెప్పబడింది, క్రమంగా వచ్చే ఏడవ దినమే. ఆ సబ్బాతు దినానికి ముందు దినం (క్రీస్తు చనిపోయిన దినం). వారంలో సాధారణంగా ఆరవ దినమౌతుంది – అంటే శుక్రవారం.

## అభ్యంతరం # 1: మూడు రాత్రింబగళ్లు "72 గంటలు"

క్రీస్తు శుక్రవారం చనిపోయారనడానికి ప్రాథమికమైన అభ్యంతరం, మత్తయి 12:40లోని క్రీస్తు ప్రతిపాదనయే: "యోనా మూడు రాత్రింబగళ్లు తిమింగలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్యకుమారుడు మూడు రాత్రింబగళ్లు ఉండును" (మత్తయి 12:40). "మూడు రాత్రింబగళ్లు" అనే మాటలను కొందరు అక్షరార్థంగా తీసికొని, ఆదివారం నుండి వెనుకకు లెక్కించుకొంటూ వెళ్లారు – ఆయన లేచిన దినం నుండి మరణించిన దినానికి లెక్కలు కట్టారు. లేఖనాల్లోని యితర వివరాలు వారి తీర్మానానికి సరిపోయేలా కుదిరించారు.

"మూడు రాత్రింబగళ్లు" అనే మాటలను ప్రభువు అక్షరార్థమైన 24 గంటలకు ఉద్దేశించారా లేదా అనేది ప్రశ్న.[11] ఆయన తరచుగా "మూడవ దినమున" లేపబడతానని పలికిన వాస్తవాన్ని బట్టి (మత్తయి 16:21; 17:23; 20:19; లూకా 24:7, 21, 46), అక్షరార్థమైన భావన మూడు రాత్రింబగళ్లు ఉద్దేశించినట్టు విదితమౌతుంది. క్రీస్తు "మూడవ దినమున లేపబడెను" అని పౌలు దైవప్రేరేపణతో పలికినప్పుడు, ఆది సంఘము యొక్క విశ్వాసాన్ని అతడు వ్యక్తపరచాడు (1 కొరింథీ. 15:4). అక్షరార్థమైన "మూడు రాత్రిం బగళ్లు" పునరుత్థానాన్ని "మూడవ దినాన కాదు నాల్గవ దినాన" జరిగినట్టు చెప్పుతుంది.[12]

పాతనిబంధనలో ఈలాటి పదాల ప్రయోగాన్ని చూడు ఎస్తేరు 4:16; 5:1. మొర్దెకైని తక్కిన యూదులను తనకొరకు "మూడు దినములు" ఉపవాసముండుమని ఎస్తేరు 4:16లో అడిగింది, తానును తన పనికత్తెలును అలాగే చేయబోతున్నట్టు తెలిపింది.

మూడు దినాల అనంతరం, ఆమె రాజునొద్దకు వెళ్లుతుంది. అయినా, 5:1లో ఉన్న దాన్ని గమనించు: "మూడవ దినమందు" ఎస్తేరు రాజ సముఖానికి వెళ్లింది.

మత్తయి 12లోను, ఎస్తేరు 4, 5ల్లోను "మూడు దినాలు" అనే మాటలు (లూజుగా), తేలికగా ఉపయోగించడాన్ని వివరించడం ఎలా? "దినంలో ముందుగాని, వెనుకగాని, ఒక దినంలో భాగాన్ని నిండు దినంగా యూదులు భావిస్తారన్న వాస్తవంతో ఎక్కువ మంది పండితులు ఏకీభవిస్తారు."[13] కీలకమైన లేఖనాల్లో కూడా సమయ నిర్దేశం స్పష్టంగా లేదు:

- మూడు దినములైన తరువాత నేను లేచెదనని చెప్పినట్టు యూదా మతాధికారుల జ్ఞాపకాలలోనుండి చెప్పబడింది (GK: *meta*) (మత్తయి 27:63; మార్కు 8:31; మార్కు 9:31; 10:34లను కూడా చూడు[14]).
- మరోవైపు, క్రీస్తు మూడవ దినమున లేపబడతాడని కూడా లేఖనాలు సూచించాయి (మత్తయి 16:21; 17:23; 20:19; లూకా 9:22; 18:33; 24:7, 46, 1 కొరింథీ. 15:4).
- (ఆ) దినమున; "తరువాత" అనేవి ఒకదానికి బదులు మరొకటి వాడబడ్డాయి. ఉదాహరణకు, మంచి ఒప్పుకోలు అనంతరం, "మూడు దినములైన తరువాత" "లేచుట అగత్యమని" మార్కు రాశాడు (మార్కు 8:31). అదే సందర్భంలో, "మూడవ దినమున లేచుట అగత్యమని" మత్తయి, లూకాలు రాశారు (మత్తయి 16:21; లూకా 9:22).[15]
- ఆయన శత్రువుల మాటలు చర్యలు ఈ విషయాన్ని ఉదహరిస్తాయి: "- మూడు దినములైన తరువాత నేను లేచెదనని" చెప్పినది మాకు జ్ఞాపకమున్నది (మత్తయి 27:63). కాబట్టి సమాధిని "మూడవ దినమువరకు" భద్రము చేయ నాజ్ఞాపించుము. అంటే వారు మూడు దినములైన తరువాత అనేది 72 గంటల కాలమని వారు భావించలేదు. "మూడవ దినమువరకే" వారు దాన్ని భద్రము చేయగోరారు (మత్తయి 27:64).[16]

ప్రభువు మరణ దినంగా ఒకడు ఏ దినాన్ని కోరుకున్నా, "మూడు రాత్రింబగళ్లు అనేదానికి డెబ్బది రెండు గంటలు అనే ఖండితమైన వ్యాఖ్యానాన్ని సువార్త రచనల వలన అతడు పొందలేడు."[17] మత్తయి 12:40నందు "కాలమాన పట్టికలో గణిత సంబంధమైన ఖచ్చిత రూపాన్ని సాధించాలని యేసు ప్రయత్నించడం లేదు"[18] కాని తిమింగలం కడుపులో యోనా యొక్క "సమాధి" భూ గర్భంలో తానుండే దానికి పోలికగా మాత్రమే ఉపయోగించడం జరిగింది.

## అభ్యంతరం # 2: యోహానులోని వరుస క్రమము తక్కిన సువార్త రచనలకు భిన్నంగా ఉంది

మత్తయి 12:40 తరువాత, శుక్రవారం సిలువ వేయబడినదానికి బహు సాధారణమైన అభ్యంతరం ఏమంటే – యోహాను రచనలో క్రీస్తు జీవితపు చివరి సంఘటనలు సినాప్టిక్ గాస్పల్స్ కంటే వేరైన కాల ప్రణాళికలో ఉన్నాయి. A. T. Robertson ఈ లేఖన భాగాలను విస్తరించి చర్చించినప్పుడు, ఈ మాటలతో తొలి పలుకు పలికాడు: "ఈ … లేఖన భాగాల్లో … ప్రతిదానిని జాగ్రత్తగా చేసిన పరిశీలన … క్రమానుసారమైన సమయానికి ఒక రోజు ముందుగా యేసు పస్కా భోజనము చేసినట్టు చెప్పదు, గాని దానికి పూర్తిగా వ్యతిరేకంగా చెప్పుతుంది"[19] ప్రశ్నలో ఉన్న లేఖన భాగాల జాబితాను చేస్తూ క్లుప్తమైన కామెంట్సుకు మాత్రమే చోటుంది.[20]

- యోహాను 13:1 "పస్కా పండుగకు ముందే" అని ఉంది, తరువాత వచనం "భోజనము చేయుచుండగా" అనే మాటలతో ప్రారంభమౌతుంది. శుక్రవారం సిలువ వేయబడలేదని చెప్పేవారు, మేడగదిలో చేసిన భోజనం పస్కాభోజనం కాదని అంటారు. యోహాను 13:1, 2ను సువార్త రచనలతో పోల్చితే, యోహాను 13:1 పస్కాకు ముందు సంగతి సూచించి 2వ వచనం పస్కా భోజనాన్ని గూర్చి తెలుపుతుంది.[21]
- మేడ గదిలోను భోజన సమయమందు, "యేసు – నీవు చేయుచున్నది త్వరగా చేయమని" యూదాతో చెప్పారు (యోహాను 13:27). "పండుగకు తమకు కావలసినవాటిని కొనుమని" … ప్రభువు యూదాకు చెప్పెనని తక్కిన అపొస్తలులు అనుకున్నారు (యోహాను 13:29). "పండుగ" అనేది పస్కాను సూచిస్తుందని, గనుక యేసును ఆయన శిష్యులును పస్కా భోజనం చేయడం లేదని శుక్రవారం సిలువ వేయబడిన వాస్తవాన్ని నిరాకరించేవారు అంటారు. ఇది అర్థం లేని అనవసరమైన తీర్మానం. ఒక దినపు పస్కాభోజనం వెంట ఏడు దినాలు పులియని రొట్టెల పండుగ వస్తుంది. తరువాత పండుగ కార్యక్రమానికి యూదా ఏర్పాటులు చేయబోతున్నాడేమో యని ఆ అపొస్తలులు తలంచారు.[22]
- యూదా మత నాయకులు యేసును పిలాతునొద్దకు తీసికొనివచ్చినప్పుడు, "వారు మైలపడకుండ పస్కాను భుజింపవలెనని అధికార మందిరమునకు వెళ్లలేదు" (యోహాను 18:28). ఈ ప్రతిపాదన మేడగది భోజనం తరువాత చేయబడినందున, ముందు జరిగిన భోజనం పస్కా భోజనం కాదని, శుక్రవారం సిలువ వేయబడలేదనే వారు తీర్మానిస్తారు. Robertson యిలా రాశాడు,

> తొలి చూపులో యిది పరస్పర విరుద్ధమైనట్టే గోచరిస్తుంది … కాని "పస్కా" అనే పదము క్రొత్తనిబంధనలో మూడు భావాలతో ఉపయోగించ

బడింది, పస్కా (రాత్రి) భోజనము, పస్కా పశువు, లేక పస్కా పండుగ - అనేవి. ఈ సందర్భంలో కాకుండ యోహానులో ఈ పదం ఎనిమిది సార్లు వినియోగింపబడింది, అందులో ప్రతిసారి పస్కా పండుగ అనే భావంతోనే.[23]

అందునుబట్టి, సినాప్టిక్ లేఖకుల స్పష్టమైన ప్రతిపాదనల ప్రకారం, పస్కా భోజనం దానికి ముందు రాత్రియే జరిగింది (మత్తయి 26:17-19; మార్కు 14:12, 14,16; లూకా 22:8, 11, 13, 15), ఎనిమిది దినాల పండుగకు సంబంధించి సన్‌హెడ్రిన్ ప్రతినిధులకు మరొక భోజనం (లేక భోజనాలు) మనస్సులో ఉన్నట్టు విదితమైయుంది.[24]

- "ఆ దినము పస్కాను సిద్ధపరచు దినము" అని ప్రభువు తీర్పుతీర్చబడుతున్న సమయాన్ని యోహాను సూచించాడు (యోహాను 19:14). "సిద్ధపరచు దినము" అంటే, పస్కా భోజనాన్ని సిద్ధపరచుదినమని శుక్రవారం సిలువను నిరాకరించేవారు అంటారు, కాని యూదులచే ఉపయోగింపబడిన ఆ పదము సబ్బాతుకొరకు సిద్ధపడడాన్ని సూచిస్తుంది (మత్తయి 27:62; మార్కు 15:42; లూకా 23:54; యోహాను 19:31, 42లను చూడు).[25] ఈ లేఖన భాగంలోని "పస్కా" అనే పదం, పండుగను సూచించాలిగాని భోజనాన్ని కాదు. ఇది యోహాను 18:28 వంటిదే. "పస్కా వారమునకు సిద్ధపరచు దినము" అని NIV అంటుంది. అంటే, "పస్కా [వారం] కొరకు సిద్ధపడు దినము [సబ్బాతు ఆ వారంలో వచ్చింది]."
- క్రీస్తు చనిపోయిన మరుదినము "సబ్బాతు" అని యోహాను 19:31 అంది. అయితే అది "మహా దినము" అని పిలువబడింది. అలా అనగానే - అది [ఏడవ దినం] సబ్బాతు కాదని, పస్కా పండుగ కాలంలో ఆచరింపబడే దినాల్లో ఒకటని, శుక్రవారం సిలువను నిరాకరించేవారు అంటారు. ముందుగానే గమనించినట్టు. లూకా కాలానుగుణ నిర్ణయాన్ని బట్టి, అది మామూలుగా వచ్చే ఏడవ దినపు విశ్రాంతినే సూచిస్తుంది దీనికి వ్యతిరేకంగా లేఖనంలో ఏ సూచనా లేదు. ఎనిమిది దినాల పండుగ కాలంలో ఈ విశ్రాంతి దినం వచ్చినందున అది "ఎక్కువ - ప్రత్యేకంగా" చూడబడింది.[26]

## విశ్వాసానికి సంబంధించిందేనా?

శుక్రవారం సిలువ వేయబడిన దానికి యితర అభ్యంతరాలను ప్రస్తావించబడ వల్లపడదు,[27] అయితే ఈ విషయం చర్చించడానికి కావలసిన దానికంటె ఎక్కువ సమయాన్ని చోటునూ తీసికొన్నాను. "చెప్పబడిన వాస్తవాలన్నిటిని దృష్టిలో ఉంచుకొని, [యేసు] సమాధిలో ఉంచబడింది శుక్రవారం సాయంత్రంనుండి ఆదివారం ఉదయం వరకు అని నమ్మడం లాజికల్‌గా ఉంటుంది" అని Hester మాటలతో నేను సమ్మతిస్తాను. ఈ భావన సువార్త రచనల ద్వారా కోరదగిన అవసరాలన్నింటిని తీర్చుతుంది.[28] ఏది

యెలాగున్నా, సాక్షాధారాలను తూకంవేసి నీ సొంత నిర్ణయానికి వచ్చితే నేను నీకు దీన్ని విడిచిపెడుతున్నా. ఇది విశ్వాసపు అవసరతగా ఉండనవసరంలేదని గుర్తుంచుకో. నేను వచ్చిన తీర్మానానికి భిన్నమైనదానికి నీవు చేరుకున్నట్టయితే, నేను యింకను నిన్ను నా సహోదరునిగా భావిస్తాను – నా విషయంలో కూడా నీవు అట్టి భావననే కలిగియుంటావని నిరీక్షిస్తున్నా.

---

సూచనలు

[1]"క్రీస్తు జీవితం, 2లో" ఈ వ్యాసం వచ్చింది. [2]ఈ ప్రశ్న "క్రీస్తు జీవితం, 4"; "క్రీస్తు జీవితం, 6లో" ప్రస్తావింపబడింది. [3]మార్కు 16:9 మార్కు వివాదపు ముగింపులోని భాగమైయుంది. [4]పునరుత్థానమును గూర్చిన చర్చను చూడు. [5]యూదుల దినము సూర్యాస్తమయం మొదలు సూర్యోదయంవరకు అని గుర్తుంచుకో. [6]Robert L. Thomas. ed., and Stanley N. Gundry, assoc. ed., *A Harmony of the Gospels* (Chicago: Moody Press, 1978), 320. [7]R. C. Foster, *Studies in the Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1971), 187. [8]F. LaGard Smith, *The Narrated Bible in Chronological Order* (Eugene, Oreg.: Harvest House Publishers, 1984), 1454-56. [9]"క్రీస్తు జీవితం, 6లో" చూడు. [10]యోహాను శిష్యుడైన పాలికార్పు – క్రీస్తు పస్కాభోజనం చేసినట్టు తెలిపాడు (వ్యక్తపరచాడు). (A. T. Robertson, *A Harmony of the Gospels for Students of the Life of Christ* [New York: Harper and Row, 1950], 280).

[11]"క్రీస్తు జీవితం, 2లో" చూడు. [12]Foster, 192. [13]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 306. ఉదాహరణకు, ఆది. 42:17, 18; 1 సమూ. 30:12, 13; 1 రాజులు 20:29; 2 దినవృ. 10:5, 12 చూడు. హెబ్రీ. 11:30ని యెహోషువ 6:15తో కూడా పోల్చి చూడు. [14]ఆది భాష మార్కు 9:31; 10:34లో "మూడు దినముల తరువాత" (గ్రీకు *meta*; NASB)లో "మూడు దినముల తదుపరి" అని అంటుంది. (dia) అనే మరొక పదం మత్తయి 26:61; మార్కు 14:58ల్లో "తరువాత" అని ఉపయోగించబడింది. [15]"క్రీస్తు జీవితం, 4" చూడు. [16]ఈ సంచికలోని "చరిత్రలోని మూడు అతి ముఖ్యమైన దినములు" అనే పాఠం చూడు. [17]Foster, 191 బుధవారం సిలువ వేయబడితే, 72 గంటలకు మించుతుంది; అది గురువారం పెట్టినట్టయితే, మూడు రాత్రింబగళ్ల భాగాలుగానే మిగిలిపోతాయిగా, 72 సంపూర్తియైన గంటలు కావు. [18]Ibid. [19]Robertson, 281-84. [20]Robertson పూర్ణంగా చర్చిస్తాడు. క్రీస్తు శుక్రవారం చనిపోయాడనడానికి Thomas and Gundry అనేవారు వేరైన పంథాను ఉపయోగించారు. సమయము దినాలను సూచించడానికి యోహానును, సినాప్టిక్ రచయితలును వారు సమన్వయపరచారు (Thomas and Gundry, 321-22).

[21]"క్రీస్తు జీవితం, 6" చూడు. [22]"క్రీస్తు జీవితం, 6" చూడు. [23]"పస్కా" అనగానే సినాప్టిక్ రచయితలు పస్కా భోజనాన్ని సూచించారు. అయితే మన అక్కర ఏమంటే యోహాను ఆ పదాన్ని ఎలా ఉపయోగించాడనేది. [24]"పస్కా" అని ఈ వచనంలోని పదం పస్కాభోజనాన్ని సూచించదని స్థాపించడానికి మరొక మార్గం: ప్రేతోరియములోనికి ప్రవేశం ఆ నాయకులను సూర్యుడు అస్తమించేవరకే దాదాపు అపవిత్రులనుగా చేస్తుంది (లేవీ. 15:1–24; 17;15, 16లను చూడు). గనుక, ప్రశ్నలో ఉన్న ఆ దినము పస్కాకు ముందు దినమైనట్లయితే, సూర్యాస్తమయం తరువాత వారు పస్కా భోజనం చేసే వీలు వారికి కలిగియుండేదే. అందువలన, వారు పస్కాభోజనాన్ని గూర్చి గాక, వేరొక భోజనాన్ని గూర్చి అక్కర గలవారైయున్నారు. [25]క్రీస్తు శుక్రవారం చనిపోయారనడానికి నా రెండవ హేతువు, "క్రీస్తు జీవితం, 6" చూడు. [26]ఈ సంచికలోనే "చరిత్రలోని మూడు అతి ముఖ్యమైన దినములు" అనే పాఠం చూడు. [27]ఉదాహరణకు, పస్కాను గూర్చి పాత నిబంధన బోధిస్తున్నదానిపై subjective వాదముంది. గురువారం నాడు పస్కా పశువులు అర్పింపబడే సమయంలో క్రీస్తు బలియైయుంటే తగినట్టుగా ఉండేదే అనే వివాదము తెలుపబడింది. [28]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 224.